www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 28 డిసెంబర్ 2023

సిఎం జగన్ పాలనలో ఇంటి వద్దకే పథకాలు

ప్రజాశక్తి - ఆలమూరు

సిఎం జగన్ పాలనలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను వారి ఇళ్ల వద్దకే అందిస్తున్నారని ఎంఎలఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చెముడులంకలో సుమారు రూ.1 కోట తో నిర్మించిన సిసి రోడ్లను, రూ.1కోట తో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలను, రూ.10 లక్షలతో నిర్మించిన సిసి డ్రెయిన్‌లను సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి బుధవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, కాపు నేస్తం, ఆసరా లాంటి పథకాలు లబ్ధిదారుల బాంక్ ఖాతాలలోకే నేరుగా డబ్బు జమచేశాన్నారు. అలాగే రూ.1 కోటితో వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నామన్నారు. ఇంటింటికీ మంచినీటి కుళాయి పనులు కూడా జరుగుతున్నాయన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం

- వివిధ జిల్లాల నుంచి కాకినాడకు తరలొచ్చిన ప్రతినిధులు
- అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో సభ నిర్వహణ
- అఖిల భారత నాయకులతో పాటూ పలువురు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుల హాజరు
- ప్రారంభ సభ, కార్యదర్శి నివేదిక, గ్రూపు చర్చలతో మొదటి రోజు ముగింపు

జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

సాగర తీరాన ఉన్న కాకినాడ నగరం ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభకు వేదికైంది. అల్లూరిసీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఈ మహాసభ బుధవారం ఉత్తేజభరిత వాతావరణంలో ప్రారంభమైంది. పభా ప్రాంగణాన్ని నాయకులు ఫ్లెక్సీలు, సెల్ఫీ పాయింట్లతో అందంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు హాజరయ్యారు. తొలిరోజు జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన సభ జిల్లాల వారీ చర్చల నివేదికతో ముగిసింది. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేయగా, ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

విద్యారంగ పరిరక్షణకు మరిన్ని పోరాటాలు

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

విద్యారంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన 24వ రాష్ట్ర మహాసభలో ఆయన ప్రారంభ ఉపన్యాసమిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు బతికి ఉన్నాయంటే అది ఎస్ఎఫ్ఐ పోరటాల ఫలితమేనన్నారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. చదువు అనేది వెనుకబాటు తనం, దోపిడీ, అజ్ఞానం, అన్యాయం నుంచి బయటకి తెచ్చేదిగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. నూతన విద్యా విధానం వల్ల జరుగుతున్న నష్టాలను ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల స్కూళ్లు మూతబడ్డాయన్నారు. ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ కావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తుండడం బాధాకరమన్నారు. నానాటికీ విద్యా ప్రమాణాలు దిగజారుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిలో నాణ్యమైన చదువులు కరువయ్యాయన్నారు. అనంతరం ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు.

ఎస్ఎఫ్ఐ పతాకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఉత్సాహపూర్తమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు విపి.సాను అమరవీరుల స్తూపానికి, అల్లూరి సీతారామరాజు, ధీరజ్ రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ సాజి, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, తదితరులు నివాళులర్పించారు. మహాసభ ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలపించారు. 'వీరులారా వందనం.. విద్యార్థి అమరులారా వందనం మీ పాదాలకు'... అంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు గీతాలు ఆలపించారు.

అమరవీరులకు నివాళి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ అధ్యక్షతన బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్వాతంత్ర్య పోరాట వీర కిశోరం భగత్ సింగ్ విగ్రహానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు విపి.సాను, ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానాన్ని సిహెచ్.వినోద్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

ఆకట్టుకున్న సభా ప్రాంగణం

అల్లూరి సీతారామరాజు నగర్‌లో ధీరజ్ సభ ప్రాంగణంలో మహాసభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. మహాసభ ప్రాంగణం వద్ద 1970 సంవత్సరం నుంచి 2021 వరకు ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఫోటో ఫ్రేమ్స్ ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సెల్ఫీ ఫ్రేమ్, ఐ లవ్ ఎస్ఎఫ్ఐ, ప్రధాన ద్వారం ఎదురుగా 'మా స్ఫూర్తి' అంటూ దేశ, అంతర్జాతీయ నాయకుల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజానాట్యమండలి కళాకారులు విద్యార్థి ఉద్యమ గీతాలను ఆలపించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ ప్రవేశపెట్టిన సంతాప తీర్మనం అనంతరం నాయకుల సంతాపం

మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఎ గృహాలు

ముట్టడి

రామచంద్రపురంలో మంత్రి వేణుకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

అమలాపురంలో మంత్రి విశ్వరూప్ ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, పాల్గొన్న కారెం వెంకటేశ్వరావు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అంగన్‌వాడీల సమ్మె ఉధృతమైంది. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు బుధవారం ప్రజాప్రతినిధుల ఇల్లు ముట్టడి కార్యక్రమంలో అంగన్‌వాడీలు మంత్రులు, ఎంఎల్ఎల ఇళ్లు ముట్టడించారు. ప్రజాసంఘాల నేతలు తదితరులు మద్దతు తెలిపారు.

అమలాపురం డిమాండ్ల పరిష్కారం కోసం అమలాపురంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. అమలాపురం డివిజన్ అంగన్‌వాడీ నాయకులు బేబీ గంగారత్నం మాట్లాడారు. ఒకానొక సందర్భంలో అంగన్వాడీలు మంత్రి విశ్వరూప్ ఇంటిలోకి చొరబడే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. విశ్వరూప్ ఇంటి వద్ద అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్, అమలాపురం పట్టణ, రూరల్ సీఐలు క్రాంతి కుమార్, వీరబాబు, రూరల్ ఎస్ఐ పరదేశితో పాటు పోలీసులు మోహరించడంతో ఒకింత ఉద్రిక్త నెలకొంది. సిపిఎం జిల్లా కన్వీనర్ కా రెం వెంకటేశ్వరావు మాట్లాడుతూ పోరాటాలు తమకు కొత్త కాదని రాష్ట్ర ప్రభుత్వం సమస్యను సున్నితంగా పరిష్కరించాలని, జటిలం చేయడం సరికాదన్నార. మంత్రి విశ్వరూప్ నివాసంలో అందుబాటులో లేకపోవడంతో అంగన్‌వాడీ నాయకులు వినతి పత్రాన్ని మంత్రి పిఎకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ పి.అమూల్య, ప్రాజెక్టు నాయకులు ఎం.విజయ రత్నకుమారి, దైవకృప తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** డిమాండ్ల పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు మంత్రి వేణుగోపాలకష్ణ ఇల్లు ముట్టడించారు. అదేవిధంగా కాళీ ప్లేట్లు గరిటెలతో మంత్రి ఇంటి వద్ద నిరసన తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన విన్న మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చి అంగన్‌వాడీలను ఉద్దేశించి ప్రసంగించారు.

అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మె వారి డిమాండ్లను పరిష్కారం కోసం సిఎం జగన్‌ను కలిసి వివరిస్తానని మంత్రి వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్లు మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు ఎం.దుర్గావరలక్ష్మి తదితరులు ఆధ్వర్యంలో సుమారు నాలుగు వందల మంది నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కొనసాగుతున్న సమ్మెకు ఆశ వర్కర్లు మద్దతు తెలిపారు. ఈ మేరకు.రామచంద్రపురం మండలం లోని ఆశా వర్కర్లు ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి అంగన్‌వాడీల సమ్మె త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్ ఎం .వెంకటేశ్వరావు కు వినతి పత్రం అందజేశారు. **మండపేట** రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు అంగన్‌వాడీలు మండపేట పట్టణంలోని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి, తోట త్రిమూర్తులు కార్యాలయాలను ముట్టడించారు. అనంతరం ఎంఎల్ఎ వేగుళ్లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అంగన్‌వాడీ కార్యకర్తలంతా పాల్గొన్నారు. **రావులపాలెం** మండలంలో గోపాలపురం గ్రామంలోని కొత్తపేట ఎంఎల్ఎ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదరి కె.కృష్ణవేణి మాట్లాడుతూ తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఎంఎల్ఎలు, మంత్రులు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పైగా ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ఇంటిముందు ఆందోళన చేపట్టి అక్కడే నిరసన కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న రావులపాలెం ఎస్ఐ వెంకటరమణ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేసిన వెంటనే కేసులు నమోదు చేస్తామని అంగన్‌వాడీ లను హెచ్చరించారు. 600 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళ లీడర్ పి.వెంకటలక్ష్మి, సూర్యకళ, ఇందిర, స్వర్ణ సుమతి, సుశీల తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయానికి అంగన్ వాడీ వర్కర్లు తరలివచ్చి ముట్టడించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ దుర్గా ప్రసాద్ మాట్లాడారు. అమెరికా నగరంలో టెక్సాస్ రోడ్డు ప్రమాదంలో బంధువులను కోల్పోయిన ఎంఎల్ఎ సతీష్ కుమార్‌కు విషయం తెలిసింది. దీంతో ఆయన ప్రతినిధిగా స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావుని పంపారు. ఆయన అంగన్‌వాడీ సమస్యల వినతి పత్రాన్ని స్వీకరించారు. ఆందోళనలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు దుర్గా మహేశ్వరి జయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అంగన్‌వాడీలు నగరంలో ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబు ఇంటిని ముట్టడించారు. సమస్యలతో కూడిన వినతి పత్రం ఎంఎల్ఎకి అందజేశారు.

మండపేట ఎంఎల్ఎ వేగుళ్లకు ఇంటి వద్ద అందజేస్తున్న అంగన్‌వాడీల నిరసన

ముమ్మిడివరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన

రావులపాలెం మండలం గోపాలపురంలో ఎంఎల్ఎ జగ్గిరెడ్డి ఇంటి వద్ద అంగన్ వాడీల నిరసన, పాల్గొన్న కె.కృష్ణవేణి

మామిడికుదురుమండలం నగరంలో ఎంఎల్ఎ ఇంటి వద్ద అంగన్ వాడీల ఆందోళన

కార్టూ'నిజం'

బతికున్నోడెవ్వడూ ఓటేస్తారని నమ్మకం లేదట... అందుకని!!!

8వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు తలపెట్టిన సమ్మె బుధవారానికి 8వ రోజుకు చేరింది.

మండపేట ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ జిల్లా కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారానికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మండపేట మండల విద్యా శాఖా అధికారులు నాయుడు రామచంద్ర రావు, సిహెచ్.సోమి రెడ్డి తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో మండపేటకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎస్ సర్వేశ్వరరావు, శేషారావు, జె.నారాయణరావు, ఆర్కే మాధురి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** విద్యాశాఖ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ఎస్ఎ జెఎసి డిమాండ్ చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు మానవ హారం చేసి నిరసన తెలిపారు. వీరికి ఎస్‌టియు, యుటిఎఫ్ సంఘాలతో పాటు కార్మిక సంఘాలు సిఐటియు నాయకులు జి.దుర్గా ప్రసాద్, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావులతో పాటు పలువురు ఎంఇఒలు మద్దతు తెలిపారు. సిఆర్‌పి లు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** సమగ్ర శిక్ష ఉద్యగుల సమ్మెలో భాగంగా నగరంలో ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ కొండేటి చిట్టి బాబును కలిసి సమస్యలు పరిస్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి తమకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.

ఎంఎల్ఎ చిట్టిబాబుకి వినతిపత్రం అందజేస్తున్న మామిడికుదురు సమగ్ర ఉద్యోగులు

ముమ్మిడివరంలో ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన

మండపేటలో మద్దతు తెలుపుతున్న మండల విద్యా శాఖ అధికారులు

ఆక్రమణలో ఉన్న భూమి స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కుడుపూరు గ్రామంలో గల నీలకంటేశ్వర స్వామి దేవస్థానం పంట భూమిని ఆక్రమణంలో ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు.. ఈ మేరకు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కెఎన్‌విడివి.ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి 4 ఎకరాల 21 సెంట్లు భూమిని ఆక్రమణ దారుల నుంచి స్వాధీన పరచుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎన్‌వి. సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థి మణికంఠకు అధ్యాపకుల అభినందన

ప్రజాశక్తి-మండపేట

అంతర్జాతీయ మానవతా సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా, 108 సూర్యనమస్కారాల కేటగిరీలో పి.లిఖిత సాయి మణికంఠ ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డివివి.నాగేశ్వరరావు రెడ్డి బుధవారం కళాశాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఇటువంటి కార్యక్రమాలలో విజేతగా నిలుస్తుండటం కళాశాలకు మంచి పేరు తీసుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లి దండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

72 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న అయినవిల్లి లంకకు చెందిన దాకారపు రవిరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 60 మద్యం బాటిళ్లు స్వాధీన పరుచుకున్నారు. మొబైల్ ఫోను, సరుకు రవాణాకు వినియోగించిన స్కూటీ స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు తరలించారు. మరో కేసుకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెంకు చెందిన గూడె వెంకటేష్ అనే వ్యక్తినీ అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. తాళ్లరేవు సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జెవి.భవాని, ఎంవివివి.కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కాపవరంలో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,430 నగదు స్వాధీనం చేసుకున్నఉట్ల ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

అమలాపురంలో యువకుని ఆత్మ హత్య

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం జెడి వరల్డ్ షాప్‌లో పనిచేస్తున్న కుడుపూడి హరీష్ (25) మానసిక వత్తిడితో బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడు. అతడు పని చేస్తున్న షాప్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబాన్ని సరిగ్గా చూసుకోలేక పోతున్నానని, మానసిక వత్తిడి తట్టుకోలేక పోతున్నానని రాసిన సూసైడ్ నోట్‌ను పోలీస్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

సారాతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎస్ఇబి స్టేషన్ దేవరపల్లి పరిధిలో తమ సిబ్బందితో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు పంపినట్టు సిఐ డి.సుధ తెలిపారు ఈ దాడులల్లో నాటు సారా స్వాధీనం చేసుకుని దేవరపల్లి మండలం యర్నగూడెంకు చెందిన బొల్లం పవన్ పోసి, గోపాలపురం మండలం జగన్నాధపురానికి చెందిన ఒక మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్టు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అగ్ని ప్రమాద బాధితులకు జనసేన పార్టీ నాయకులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. నడిపూడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన దొండపాటి లోవరాజు ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబానికి అండగా జనసెన పార్టీ నాయకులు నల్లా శ్రీధర్ రూ.5వేలు, అమలాపురం నియోజకవర్గ పార్లమెంటు ఇంచార్జి డిఎంఆర్ శేఖర్ రూ.5 వేలు,నడిపూడి గ్రామ జనసైనికులు రూ.5 వేలు మొత్తం రూ.15వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు, కంచి పల్లి అబ్బులు, ఇసుకపట్ల రఘుబాబు,నల్లా వెంకటేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్ పడాల నానాజీ, ఆర్‌డిఎస్ ప్రసాద్, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొప్పుల నాగ మానస, చిందాడగరువు ఎంపిటిసి సభ్యుడు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం అందిస్తున్న లీలా కృష్ణ

గాయపడ్డ బాలునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం.

కోరుమిల్లి గ్రామానికి చెందిన గాయపడ్డ బాలుడు సంకర ప్రకాష్ జనసేన పార్టీ మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. దీపావళి రోజున తన చేతి వేళ్లను పోగొట్టుకుని బాధపడుతున్న ప్రకాష్‌కు జనసేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.32వేల సాయాన్ని ఆయన అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుట్టుపు నాగరాజు, జనసేవాదళ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న ప్రముఖులు

పేదలకు సైకిళ్లు, దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలం కడలి గ్రామంలో బుధవారం మిరకిల్ మినిస్ట్రీస్, సఖినేటిపల్లి కి చెందిన శాంతి సదన్ మినిస్ట్రీస్ లద్వారా సుమారు వెయ్యి మంది పేదలకు సైకిళ్ళు, దుస్తులు, పాద రక్షకులు, వంట సామగ్రి తదితర వస్తువులు పంపిణీ చేశారు. కోనసీమ పాస్టర్స్ ఫెలోషిప్ వెల్ఫేర్ అధ్యక్షుడు వై. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వై.శ్రావణ్‌కుమార్, శాంతిసదన్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ శిరీష్ జాషువా మాట్లాడారు. గ్రామ సర్పంచ్ చొప్పల గుణనాథ్, వైసిపి నాయకులు గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఛైర్మన్ కుంచే రమణారావు, రాజోలు డిటి శ్రీనివాస్, రాజోలు ఎస్ఐ జి.పద్మ్వ, వై. శశి భూషణ్, కె.కిమ్ నాతన్, తదితరులు పాల్గొన్నారు.

కదిలొచ్చిన విద్యార్థి

ఇట్స్... ఫోటో టైమ్.. ప్రాంగణం వద్ద ఫోటో ఫ్రేమ్‌లో బాలికలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 24వ మహాసభ బుధవారం కాకినాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు కదిలొచ్చారు. మొదటి రోజు ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. నాయకుల ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలోచింపజేశాయి. ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసి మాజీ నాయకులు, ప్రస్తుత నాయకులతో ప్రాంగణం కళకళలాడింది.

మహాసభ వేదిక

విప్లవ స్తూపం వద్ద ఆలిండియా అధ్యక్షులు సాహూ విప్లవ జోహార్లు

సీనియర్ల మాటామంతీ...

గ్రూపు చర్చల్లో కాకినాడ జిల్లా ప్రతినిధులు

సాహు సమాలోచన...

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేపట్టారు. బుధవారం సమ్మె రెండో రోజుకు చేరింది. **మండపేట** సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి చేరుకుంది. పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు బంగారు కొండ, కొమారపు నరేంద్ర కుమార్, లోవరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** రామచంద్రపురం పట్టణంలోని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని బుధవారం సమ్మె ప్రారంభించారు. రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా సమ్మెకు దిగిన సిఐటియు మున్సిపల్ కార్మికులు కార్యాలయం ఎదురుగా సమ్మె చేపట్టారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, గోరిపర్తి నాగభూషణం మాట్లాడుతూ సిఎం జగన్ సచివాలయం సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఒక్కరిని కూడా పర్మనెంట్ చేయకపోవడం అన్యాయం అని ధ్వజమెత్తరు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని, ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ (గ్రాడ్యుటీ, పెన్షన్ ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని, నీటి సరఫరా వీధిలైట్లు యుజిడి కార్మికులకు స్కిల్డ్ సెమీస్ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కుల సమ్మెకు ఆశ వర్కర్స్ మద్దతు తెలియజేశారు. సమ్మెలో పిల్లి వెంకటరావు, గుత్తుల తాతారావు, మేడిశెట్టి నాగబాబు, గోరిపర్తి భీమశంకర్, ముత్యాల నాగరాజు, గూడుపు చిన్న అప్పారావు , మందపల్లి వినోద్ కార్మికులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మండపేటలో మోకాళ్లపై సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ముమ్మిడివరం సిఎం జగన్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు చేపట్టిన సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది.ఈ సమ్మెలో కార్మికులు మోకాళ్లపై నిలబడి, నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన చేస్తున్న వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్ పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, రిటైర్డ్ ఉపా ధ్యాయ సంఘం నాయకుడు జనిపల్లి సత్యనారాయణ సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు, తదితరులు తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎస్అరుణ్ కుమార్ నక్కా అరుణ్‌కుమార్, ఎం. శ్రీనివాసరావు, కాశి జార్జి, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఆరోగ్య బీమాకు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ప్రధానమంత్రి ఐదు లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకానికి సంబంధించి నియోజకవర్గ ప్రజలు పేర్లు నమోదు చేసుకోవాలని వైద్యశాఖ అధికారి టి.రవిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చాలామంది పేర్లు నమోదు చేసుకోలేదని, అలాంటివారి జాబితా ఆయా గ్రామాల ఆశా వర్కర్ల దగ్గర ఉందని తెలిపారు. జాబితాలో పేర్లు లేనివారు తక్షణమే తమ పేర్లను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ అంతస్తులో ఉన్న ఎన్ఆర్‌హెచ్ఎమ్ ఆఫీస్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చేటప్పుడు తమ వెంట రెడ్ రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుకి సంబంధించి మొబైల్ ఫోన్‌లో health-id.ndhm. gov.in,,,abha.abdm. gov.in లింక్‌ల ద్వారా కార్డు పొందవచ్చని తెలిపారు. లేదా ఆశా వర్కర్లను సంప్రదించాలన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపేట

'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో కొత్తపేట సచివాలయం -3 పరిధిలో షటిల్ బ్యాడ్మింటన్ మరియు కబడ్డీ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్.హరిప్రసాద్ బాబు, విలేజ్ సెక్రటరీ సచివాలయం -3 కొత్తపేట, వైఎస్ఎస్.ఉషారాణి, ఎంఎస్‌డిఒ గర్ల్స్ హైస్కూల్ కొత్తపేట, ఎఎస్ఎస్ రమాదేవి, ఫిజికల్ డైరెక్టర్ జెడ్‌పి హైస్కూల్ మోడేకుర్రు, కె.రఘుప్రియ పాల్గొన్నారు. **మామిడికుదురు** మానసిక ఉల్లాసానికి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి క్రీడాకారులు నుంచి మంచి స్పందన వచ్చిందని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మొగలికుదురు హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం కబడ్డీ పోటీలను పరిశీలించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో వంటావార్పు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వం పెండింగ్ బకాయిలు ను విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం బుధవారం జిల్లాలో తాలూకా కేంద్రాల్లో యుటిఎఫ్ నాయకులు వంటా వార్పు నిర్వహించారు. **ముమ్మిడివరం** ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ళ వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం తాలూకా కేంద్రం వద్ద జిల్లా కార్యదర్శి టి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్ సి ఐ వి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుంచిఉద్యోగులకు ప్రతి నెల ఒకటిన జీతాలు రాక,పిఆర్సీ, డిఎ,పిఎఫ్, ఎపిజిఎల్ ఐ చెల్లించక పోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ధర్నా లో తాలూకా పరిధిలోని అయినవిల్లి, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు మరియు నాయకులు

ముమ్మిడివరంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

జనిపల్లి సత్యనారాయణ, సఖిలే సూర్యనారాయణ, పి.మురుగేసన్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** తమ డిమాండ్ల సాధన కోసం పోరుబాటలో భాగంగా రాజోలు తాలుకా యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో రాజోలు ఎంఆర్‌సి కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శి ఎన్. విశ్వనాధం, జిల్లా కార్యదర్శి ఆడబాల కాశీ విశేశ్వర రావు, ఇడబ్ల్యుఎస్ డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, రాజోలు మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాల అధ్యక్షులు కె. రాజబాబు, యు.మోహన్, కె.రాజబాబు, గోనమండ ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు. **మండపేట** యుటిఎఫ్ టీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్నానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహించడమైనది. శిబిరానికి యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.గోపాలకష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగింది. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.సురేంద్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చైతన్య, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి డివి రాఘవులు, సిఐటియు నాయకురాలు కె.కష్ణవేణి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.రాజు, జిల్లా కుటుంబ సంక్షేమం వైస్ ప్రెసిడెంట్ జి సుధాకర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** స్థానిక పాత్ బస్టాండ్ సెంటర్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో తాలూకా ఉపాధ్యాయులు పోరుబాట కార్యక్రమంలో వంట వార్పు చేస్తూ నిరసన తెలియజేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు సత్యానందరావు సంఘీభావం తెలిపారు. యుటిఎఫ్ జిల్లా సెక్రటరీ వై.మురళి బాలాజీ, విజయ కష్ణ, విఎస్.ప్రసాద్, కాజా మొహిద్దిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అనేది కీలకమని, ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు మూలమని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2024 కార్యక్రమం ద్వారా నాణ్యత, ఖచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితాల రూప కల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా కోరారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఓటరు జాబితాల సవరణ అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, వైసిపి తరపున షేక్ అబ్దుల్ ఖాదర్, బిజెపి తరపున యాళ్ల దొరబాబు, దూలం రాజేష్, టిడిపి తరఫున అల్లాడి స్వామి నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్ షిప్‌తో నైపుణ్యాల అభివృద్ధి

ప్రజాశక్తి-అమలాపురం

ఇంటర్న్‌షిప్ విద్యార్థికి కెరీర్ అన్వేషణ, అభివృద్ధికి కొత్త నైపుణ్యాలను నేర్చుకునే అవకాశాన్ని ఇస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లాలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించి ఇంటర్న్షిప్ వత్తి శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తీరు గురించి విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 53 డిగ్రీ కళాశాలలో 4,382 మంది విద్యార్థిని విద్యార్థులు నమోదు కాబడ్డారని 66 ప్రభుత్వ 15 ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లో ఇంటర్న్ షిప్ పొందాల్సి ఉందన్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు ఈ ఆరు నెలల ఇంటర్న్ షిప్ కార్యక్రమాలకు ఆసక్తి ఉన్న పిల్లల జాబితాలను జనవరి రెండో తేదీ నాటికి వికాస సంస్థకు అందిం చాలన్నారు .

CHANGE OF NAME

My old name is **KOTTAPALLI RAMAKRISHNA SRINIVAS , S/o.Surya Bhaskararao** my changed new name is **KOTTAPALLI RAMA KRISHNA SRINIVASU**

KOTTAPALLI RAMAKRISHNA SRINIVASU
D.No.4-122, Peravali Village & Mandal, E.G.Dist., A.P.

పేరు మార్పు ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి, కానూరు గ్రామానికి చెందిన మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ (లేటు) అను నా పేరు, నా భార్య పేరు, నా తండ్రి పేరు, నా పుట్టిన తేది, నా డోరు నెంబరు గతంలో పాస్‌పోర్టు నందు మిద్దాడే శ్రీను, మిద్దాడే ఆదిలక్ష్మి, మిద్దాడే సత్యనారాయణ, డోరు నెంబరు 4-119, పుట్టిన తేది 05-02-1979 గా నమోదైంది. నా అసలు పేరు మిద్దే శ్రీనివాసు, నా భార్య పేరు మిద్దే లక్ష్మి, నా తండ్రి పేరు మిద్దే సత్యనారాయణ (లేటు), నా పుట్టిన తేది 03-02-1980, డోరు నెంబరు 4-73 అని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాను.

అడ్రస్:మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ, డోరు నెం. 4-73, కానూరు గ్రామం, పెరవలి మండలం, తూ.గో. జిల్లా

దుప్పట్లు, చీరల పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అందజేస్తున్న రమణారావు

క్రిస్మస్ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో గల క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో బుధవారం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. క్రిస్మస్ వేడుకల్లో అమలాపురం నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు చీరలు దుప్పట్లు స్వీట్ బాక్స్ లను అందజేశారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు అనుసరించాలని రమణారావు అన్నారు.

టిడిపి పథకాలు వివరించాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రతి గ్రామంలోని బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి టిడిపి అధినేత నారా చంద్రబాబు ప్రకటించిన పథకాలు గురించి వివరించాలని అమలాపురం నియోజకవర్గం ఆ పార్టీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. బుధవారం ఈదరపల్లిలో మండల టిడిపి క్లస్టర్ 2 సమావేశం క్లస్టర్ ఇంచార్జ్ అధికారి జయవేంకట లక్ష్మీ బాబ్జి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల మీద భారం మోపిందని విమర్శించారు. కార్యక్రమంలో పొలమూరి ధర్మపాల్, రాజుల పూడి భీముడు, అధికారి బాబ్జి, పెదిరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ ఆలయానికి రూ.1.35 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-కొత్తపేట

ధృవీకరణ పత్రాలను అందిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

వాడపాలెం గ్రామ దేవత మారెమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం నుండి సిజిఎఫ్ గ్రాంట్ రూ.1 కోటి 35 లక్షలు మంజూరు చేయించామనిప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అందులో రూ.1 కోటి 8 లక్షలు ప్రభుత్వం అందిస్తుంది అని, మాచింగ్ గ్రాంట్ గా రూ.27 లక్షలు ఆలయ కమిటీ అందిస్తుందని ఆయన తెలిపారు. కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు, ఆలయ కమిటీ వారికి సంబంధిత ధృవీకరణ పత్రాలను ఆయన ఎంఎల్ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం రూపురేఖలు సమూ లంగా మార్చి వేశామని, పులిదిండి వేణుగోపాల స్వామి వారి ఆలయం, గోపాలపురం శివాల యం, విష్ణాలయం, చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయాలకు సీజీఎఫ్ గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేయించుకు న్నామ న్నారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నుంచి నియోజ కవర్గంలో 44 ఆలయాల నిర్మా ణానికి రూ.4కోట్ల40లక్షలు మంజూరు చేయిం చామన్నారు. వైసిపి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుం దన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, బండారు కష్ణ, పెదపూడి శ్రీనివాస్, డి.శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ బాలరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి-అంబాజీపేట

దుస్తుల పంపిణీ చేస్తున్న బాలరాజు తదితరులు

సర్పంచ్ జల్లి బాలరాజు పుట్టినరోజు వేడు కలను టిడిపి శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. పుల్లేటికుర్రు పంచాయతీ వద్ద పార్లమెంటరీ టిడిపి ఎస్‌సి నాయకులు చిన్నం బాల విజయరావు ఆధ్వర్యంలో బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుస్తులను పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరా రవి, ఆకెళ్ళ సూరిబాబు, గల్లా అశోక్, నూకపేయి చిన్న తదితరులు పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ర్యాలీ జగన్మోహినీ కేశవ మరియు గోపాల స్వామి దేవస్థానం ఆలయ హుండీల ఆదాయాన్ని బుధవాకం లెక్కించారు. తనిఖీదారు జి.సత్య వరప్రసాద్, పర్యవేక్షణలో ూడు నెలలుగాను హుండీలను లెక్కించగా రూ.4లక్షల40,591 సమకూరాయి. ఉమా కమండలేశ్వర స్వామి వారి దేవస్థానము హుండీలను లెక్కించగా రూ.1లక్ష 65 వేలు వచ్చాయని ఆలయ కృష్ణ చైతన్య తెలిపారు కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబు , అర్చకులు తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I, **MANIVELTHI TATAJEE**, S/o. M.Atchiyya, R/o. D.No.1-85, Balaramapuram, Kakinada District, A.P., have changing my name from **MANELTHI TATAJEE** (Old Name) to **MANIVELTHI TATAJEE** (New Name). Henceforth I am being called as **MANIVELTHI TATAJEE**. This is for all purposes.

CHANGE OF NAME & D.o.B

I MEERZA RAZA HUSSAIN, S/o. ABBAS HUSSAIN Resident of D.No: 2-80, Muslim Veedhi ,Mamidikuduru(V), Mamidikuduru Mandal, Dr.B.R. Ambedkar Konaseema District, Andhra Pradesh, Pin-533247 have change my name and Date of Birth from existing name MIRZA JAFAR HUSSAIN, D.O.B: 10-12-1987 (old) to **MEERZA RAZA HUSSAIN,** D.O.B: **28-06-1992** (New) as per Affidavit 21/12/2023 executed in presence of Advocate-Notary Public, East Godavari District.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT ELURU
M.V.O.P.No. 152/2023

Between :
Areti Suresh - Petitiner
And
Pasupuleti Dharmendra & others - Respondents

R1 - Pasupuleti Dharmendra, S/o. Nanaji, Aged 35 years, Driver of Tanker Lorry bearing No. AP31TB1949, R/o. H.No.1-11, Ambethkar Centre, Chitrada village, Pithapuram (M), Kakinada District-533450.

మీరు పై తెలిపిన MVOP 152/23లో పై తెలిపిన 1వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీకు జనవరి, 4వ తేదీ 2024వ సం.రం. ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది : 04-01-2024

Sri. Yeleti Manoharam,
Advocate, ELURU, Cell No. 9849234161